24-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - చదువులో నిర్లక్ష్యం చేయకండి, అవినాశీ జ్ఞాన రత్నాలతో మీ జోలిని నింపుకుంటూ ఉండండి, వినాశీ ధనము వెనుక ఈ సంపాదనను వదలకూడదు"

ప్రశ్న:- ఏ పిల్లలైతే తండ్రి సమానంగా దయార్ద్ర హృదయులో, వారి గుర్తులేమిటి?

జవాబు:- వారికి జ్ఞానం యొక్క నషా ఎక్కి ఉంటుంది, వారు జ్ఞాన రత్నాలను స్వయంలో ధారణ చేసి, ఇతరులకు జ్ఞానం యొక్క ఇంజెక్షన్ ను ఇస్తూ ఉంటారు, అందరినీ ఆసురీ మతం నుండి విడిపిస్తూ ఉంటారు. 2) బాబా ఏదైతే వినిపిస్తారో, దానిని నోట్ చేసుకుంటారు మరియు ఉదయముదయమే లేచి దానిపై ఆలోచిస్తారు, విచార సాగర మథనం చేసి సదా హర్షితంగా ఉంటారు.

గీతము:- మా తీర్థం అతీతమైనది... (హమారే తీర్థ్ న్యారే హై...)

ఓం శాంతి. శివుని జయంతి ఎప్పుడు జరుగుతుంది లేదా పరమపిత పరమాత్మ శివుడు ఎప్పుడు అవతరిస్తారు, ఇది భారతవాసులకు తెలియదు. శివుడు ఎప్పుడు అవతరిస్తారు అనేది పిల్లలైన మీకు కూడా నంబరువారు పురుషార్థం అనుసారంగా తెలుసు! రాత్రివేళ అవతరించారు అని పాడుతారు. కానీ ఏ రాత్రి? ఈ సాధారణ రాత్రి-పగలు ఉంటాయి కదా, ఈ రాత్రి వేళనా లేక ఇంకేదైనా రాత్రి వేళనా? దీని గురించి భారతవాసులకు తెలియదు. శివునికి బదులుగా వారు కృష్ణుని జన్మను రాత్రి 12 గంటలకు చూపించారు. శివుడిని నమ్ముతారు కానీ వారెప్పుడు జన్మ తీసుకుంటారు, ఇది తెలియదు. శివుని అవతరణ రోజు అందరికీ అన్నింటికన్నా అతి పెద్ద రోజు, ఎందుకంటే వారు సర్వుల సద్గతిదాత. ఎప్పుడైతే అందరికీ దుఃఖం కలుగుతుందో, అప్పుడు ఆర్తనాదం చేస్తారు - ఓ పతితపావనా రండి, ఓ గాడ్ ఫాదర్ దయ చూపండి అని. పోప్ కూడా అంటారు, ఓ గాడ్ ఫాదర్, ఈ మనుష్యులపై దయ చూపండి, వీరు ఒకరినొకరు హతమార్చుకునేందుకు సిద్ధమైపోయారు, ఎవరు చెప్పింది వినరు కూడా, వీరికి ఈశ్వరుడే మతమివ్వాలి అని. ఇంట్లో ఎవరైనా పాడైపోతే, ఈశ్వరా, వీరికి మంచి మతాన్ని ఇవ్వండి ఎందుకంటే ఆసురీ మతంపై నడుస్తున్నారు అని అంటారు. ఇప్పుడు భగవంతుడు ఎవరు అనేది కూడా తెలియదు. భగవంతుడు నిరాకారుడు, సర్వవ్యాపి అని అంటారు. ఇలాగైతే ఏ మాటకు అర్థం ఉండదు. బాబా సాధారణ బ్రహ్మ తనువులో ఎలా అవతరిస్తారు అనేది పిల్లలైన మీకు తెలుసు. బ్రహ్మ ఎక్కడ జన్మ తీసుకున్నారు, ఇది భారతవాసులకు తెలియదు. దాదా చిత్రాన్ని చూసి తికమకపడతారు. బ్రహ్మ, విష్ణువు యొక్క నాభి ద్వారా జన్మ తీసుకున్నారు అని అనుకుంటారు. ఇప్పుడు నాభి ద్వారానైతే ఎవరి జన్మ జరగజాలదు. విష్ణువు ఎక్కడ నివసించేవారు, ఎవరి చరిత్రను గురించి తెలియనే తెలియదు. విష్ణువు, బ్రహ్మ ద్వారా అన్ని వేదాల-శాస్త్రాల సారాన్ని వినిపించారా ఏమిటి? బ్రహ్మకు చేతుల్లో వేదాలను చూపించారు. ఇది కూడా జరగజాలదు. తండ్రి అర్థం చేయిస్తారు, ఒకటైతే పిల్లలు దేహీ-అభిమానులుగా అయి ఇక్కడ కూర్చోవాలి. ఆత్మలమైన మేము పరమపిత పరమాత్మ నుండి ఈ చెవుల ద్వారా వింటున్నాము. కానీ పిల్లలు పదే-పదే మర్చిపోతారు. ఆత్మలమైన మాతో పరమపిత పరమాత్మ సంభాషణ చేస్తున్నారు. ఎవరైతే సర్వుల సద్గతిదాత, జ్ఞానసాగరుడో, వారు కూర్చొని పిల్లలను చదివిస్తారు. ఇది మీ బుద్ధిలో తప్ప ఎవరి బుద్ధిలోనూ కూర్చోదు, అందుకే అంత గౌరవాన్ని ఉంచరు. ఒకవేళ భగవంతుడు చదివిస్తున్నారు అన్న నిశ్చయం ఉన్నట్లయితే, ఈ చదువును ఒక్క క్షణం కూడా విడిచిపెట్టలేరు. ఈ చదువు అరగంట, ముప్పావుగంట నడుస్తుంది. తండ్రి అంటారు, కేవలం నన్ను స్మృతి చేయండి. ఈ ఒక్క విషయాన్ని ఎప్పుడూ మర్చిపోకండి. మిగిలినదంతా విస్తారము. బాబా అర్థం చేయిస్తారు, ఈ వేద-శాస్త్రాలను చదవడం, దాన-పుణ్యాలు చేయడం... ఇవేవైతే చేస్తూ వచ్చారో, ఇది కూడా డ్రామాలో రచించబడి ఉంది. అర్ధ సమయం జ్ఞానము, అర్ధ సమయం భక్తి. బ్రహ్మ పగలు, బ్రహ్మ రాత్రి. ఈ సాధారణ రాత్రి-పగలు గురించైతే జంతువులకు కూడా తెలుసు. కానీ, ఈ బ్రహ్మ యొక్క రాత్రి-పగలు గురించైతే పెద్ద-పెద్ద విద్వాంసులకు కూడా తెలియదు.

పిల్లలైన మీరు గృహస్థ వ్యవహారంలో ఉంటూ, వ్యాపార-వ్యవహారాలు మొదలైనవి చేస్తూ తప్పకుండా చదువుకోవాలి కూడా. ఇందులో నిర్లక్ష్యం చేయకూడదు. బాబాకు తెలుసు, ఫలానా-ఫలానావారు నిర్లక్ష్యం చేస్తున్నారు, రెగ్యులర్ గా చదువుకోవడం లేదు, కావున ఫెయిల్ అయిపోతారు మరియు తక్కువ పదవిని పొందుతారు, ఎందుకంటే వినాశీ ధనం యొక్క లోభిగా ఉన్నారు. అవినాశీ జ్ఞాన రత్నాల పట్ల గౌరవం లేదు. ఇదైతే పిల్లలైన మీకే తెలుసు. ఈ అవినాశీ

రత్నాలే మీతో పాటు వస్తాయి. ఎవరైతే చాలా ధనాన్ని పోగు చేసుకున్నారో, గవర్నమెంట్ వారి వెనుక పడుతుంది. ఎలాగైతే మనుష్యులకు మృత్యువు వచ్చినప్పుడు పారిపోతారో, అలా గవర్నమెంట్ ఆఫీసర్లు తీసుకువెళ్ళడానికి వస్తే పారిపోతారు. చూడండి, ప్రపంచం పరిస్థితి ఎలా ఉంది. నేను అర్థం చేయిస్తాను, పిల్లలూ, సమయం చాలా కొద్దిగా ఉంది. ఈ మృత్యులోకాన్ని నరకము అని అంటారు. మేము పతితంగా ఉన్నాము అని అంటారు, అయినా కూడా తమ మతం పైనే నడుస్తూ ఉంటారు. శాంతి ఎలా ఏర్పడుతుందని, ధర్మాల వారు పరస్పరంలో కొట్లాడుకోకూడదని కాన్ఫరెన్సులు చేస్తారు. ఒక్క క్రిస్టియన్ ధర్మం వారే తమ ధర్మం వారితో కొట్లాడుతున్నారు. ఇప్పుడు వారిని మనుష్యులు ఎలా శాంతపర్చగలరు. పూర్తిగా అనాథలుగా ఉన్నారు. ఋషులు-మునులు కూడా అనేవారు, మాకు రచయిత మరియు రచన యొక్క ఆదిమధ్యాంతాల గురించి తెలియదు అని. తండ్రి అంటారు, మీకు మీ నాథుని గురించి తెలియదు. వారిని యజమానిగా నమ్ముతున్నప్పుడు, వారి గురించి తెలుసుకోవాలి కదా. భగవంతుడు, ఈశ్వరుడు, గాడ్, ఇలా భిన్న-భిన్న పేర్లన్నీ పెడతారు. వాస్తవానికైతే వారు తండ్రి కదా. వారు మన రచయిత, మనం వారికి పిల్లలము. తండ్రి, తల్లి మరియు పిల్లలు. మనం ఈశ్వరీయ పరివారం వలె ఉన్నట్లు. మాతా-పితల నుండైతే తప్పకుండా వారసత్వం లభించాలి. మనం పరమపిత పరమాత్మ యొక్క పరివారం అవుతాము. తండ్రిని సర్వవ్యాపి అని అన్నట్లయితే పరివారం అవ్వజాలదు. యజమాని అయిన రచయితకు మనం పరివారము. నేటికి 5 వేల సంవత్సరాల క్రితం కూడా తండ్రి తప్పకుండా వారసత్వాన్ని ఇచ్చారు. కేవలం మనకే కాదు, కానీ అందరికీ ఇస్తారు. మనకు జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని ఇస్తారు, మిగిలినవారందరికీ ముక్తి యొక్క వారసత్వాన్ని ఇస్తారు. ఎంత సహజము. ఈ విషయంలో కూడా సంతోషం యొక్క పాదరసం పైకి ఎక్కాలి. కానీ, అహో మాయ, ఇక్కడి నుండి బయటకు వెళ్ళినట్లయితే మాయ మరపింపజేస్తుంది. తండ్రినే మర్చిపోతారు. ఇప్పుడు మీరు తండ్రికి చెందినవారిగా అయ్యారు. శివబాబా కూడా బ్రహ్మ ద్వారా మమ్మల్ని దత్తత తీసుకున్నారని మీకే తెలుసు. బ్రహ్మ, విష్ణువు యొక్క నాభి నుండి వెలువడ్డారని కాదు. ఈ చిత్రాన్ని పెట్టాలి (గాంధీ నాభి నుండి నెహ్రూ). కానీ విష్ణు నాభి నుండి ఇంత పెద్ద బ్రహ్మ ఎలా వెలువడుతారు. ఇంకా, కూర్చొని వేదాల జ్ఞానాన్ని వినిపిస్తారు, అది ఎక్కడ? సూక్ష్మవతనంలోనా? ఏమీ బుద్ధిలో కూర్చోదు. ఎవరికైతే తండ్రి నుండి వారసత్వం తీసుకునేది ఉందో, వారు ఈ విషయాలన్నింటినీ అర్థం చేసుకుంటారు, మిగిలినవారంతా ఊహ అని అంటారు. తప్పకుండా బాబా సత్యం వినిపిస్తారు అని పిల్లలైతే నమ్ముతారు మరియు తర్వాత, బ్రాహ్మణులైన మీరు వెళ్ళి అందరికీ సత్యమైన గీతను వినిపించాలి. అందరూ ఒకేలా అర్థం చేయించలేరు. రాజధాని నంబరువారుగా తయారవుతుంది. అందరూ ఒకేలా చదువుకోలేరు. ధారణ చేసి మళ్ళీ దానిపై విచార సాగర మథనం చేయాలి. విన్నారు, నోట్ చేసుకున్నారు, ఇక కూర్చొని ఆలోచించాలి. ఈ రోజు బాబా ఏం వినిపించారు. ఉదయాన్నే లేచి ఆలోచించాలి. మీకు అందరిపై దయ కలగాలి. తమ పత్నికి, పిల్లలకు కూడా అర్థం చేయించండి అని బాబా ఆజ్ఞ ఉంది. పురుషుడు తన సుఖం కోసం రచనను రచిస్తాడు. ఈ అనంతమైన తండ్రి స్వయం సుఖాన్ని అనుభవించరు. పిల్లల కోసం మొత్తం శ్రమంతా చేస్తాను అంటారు. కావున ఎప్పుడైతే ధారణ జరుగుతుందో, అప్పుడు నషా ఎక్కుతుంది, అప్పుడిక ఎవరికైనా ఇంజెక్షన్ ఇవ్వగలుగుతారు. తండ్రి సమానంగా దయార్ద్ర హృదయులుగా అవ్వాలి. ఆసురీ మతం నుండి అందరినీ విడిపించాలి. రామునికి మరియు రావణునికి మధ్యన ఎంత భారీ శత్రుత్వం ఉంది. ఇది రావణ రాజ్యము, అది రామ రాజ్యము. పావనంగా ఎవరు తయారుచేస్తారు, పతితంగా ఎవరు తయారుచేస్తారు అనేది మనుష్యులకు ఏమీ తెలియదు. తండ్రి ఎంత మంచి రీతిలో అర్థం చేయిస్తారు. అర్థం చేయించేందుకే ఈ చిత్రాలను తయారుచేసారు. ప్రపంచ చరిత్ర-భౌగోళికము గురించి తండ్రే అర్థం చేయిస్తారు. ఈ చిత్రాలలో చాలా బాగా రాసి ఉంది. నిరాకార గాడ్ ఫాదర్ కూర్చొని మొత్తం ప్రపంచం యొక్క ధార్మిక-రాజనీతికి సంబంధించిన చరిత్ర-భౌగోళికమును వినిపిస్తారని పిల్లలైన మీకు తెలుసు. చాలా వింటారు కానీ ఏమీ అర్థం చేసుకోరు. వాస్తవానికి ఈ చిత్రము అంధుల ఎదురుగా అద్దం వంటిది. వృక్షం మరియు డ్రామా, ఇవైతే చాలా స్పష్టంగా ఉన్నాయి. ఇవి తండ్రి అర్థం చేయించి, తయారు చేయించారు. ఈ సమయంలో అందరూ అజ్ఞాన నిద్రలో నిద్రిస్తూ ఉన్నారు. పిల్లలైన మీరు ఆత్మిక యాత్రలోకి తీసుకువెళ్తారు. ఆత్మిక యాత్రికునిగా చేయడానికి ఎంత జ్ఞానాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. బుద్ధి స్వచ్ఛంగా ఉండాలి. ఈ పాత ప్రపంచం నుండి పూర్తిగా ఉపరామంగా ఉండాలి. తమ జడ స్మృతి చిహ్నం ఎక్కడుందో, అక్కడికే వచ్చి కూర్చొన్నారు, ఇది కూడా అద్భుతము. అది జడము, ఇక్కడ చైతన్యము. చాలా గుప్తమైన రహస్యముంది. ఎలాగైతే మనం గుప్తమో, అలా ఈ స్మృతిచిహ్నమైన మందిరము కూడా గుప్తమైనది. మందిరాలను తయారుచేసేవారికి ఏమీ తెలియదు. తండ్రి మీకు అన్ని రహస్యాలను అర్థం చేయిస్తారు. ప్రదర్శినీలో అక్షరాలు చాలా బాగుండాలి. మీరు అర్థం చేయించడం కూడా చాలా మంచి రీతిలో అర్థం చేయించాలి. ప్రతి వ్యక్తిని గుర్తించాలి కూడా. పెద్ద-పెద్ద వ్యక్తులు వస్తారు, కొందరు మంచి రీతిలో అర్థం చేసుకుంటారు, కొందరు అంటారు, బాగా అనిపిస్తుంది కానీ తీరిక ఎక్కడుంది. కొందరు, రేపటి నుండి వచ్చి అర్థం చేసుకుంటాము అని అంటారు. బాబా అంటారు, నీవు ఎప్పటికీ రావు. చాలా కష్టము. మీకు

తెలుసు, మేము దేవతలుగా అవుతున్నాము, మేము మా రాజధానిని స్థాపన చేసుకుంటున్నాము, మేము రాజ్యం చేస్తాము అని. కానీ ఈ మనస్సు అనే దర్పణంలో చూసుకోవాలి, నేను రాజు-రాణిగా అవుతానా లేక దాస-దాసీగా అవుతానా లేక ప్రజాగా అవుతానా. మధుబన్ కు వచ్చి ఎలాంటి నషాను ఎక్కించుకుని వెళ్ళాలంటే, అది ఇక సదా నిలిచి ఉండాలి. అచ్చా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ పాత ప్రపంచం నుండి ఉపరామంగా ఉండాలి. స్వచ్ఛ బుద్ధి కలవారిగా అయ్యి, జ్ఞానాన్ని ధారణ చేసి, ఇతరుల చేత ధారణ చేయించాలి. విచార సాగర మథనము చేయాలి.

2. తండ్రి సమానంగా దయార్ద్ర హృదయులుగా అయి, అందరినీ ఆసురీ మతం నుండి విడిపించాలి.

వరదానము:- పరివర్తనా శక్తి ద్వారా గతించినదానికి బిందువు పెట్టే నిర్మల మరియు నిర్మాన భవ

పరివర్తనా శక్తితో మొదట తమ స్వరూపాన్ని పరివర్తన చేయండి. నేను శరీరం కాదు, నేను ఆత్మను. తర్వాత స్వభావాన్ని పరివర్తన చేయండి, పాత స్వభావమే పురుషార్థీ జీవితంలో మోసం చేస్తుంది. కావున పాత స్వభావాన్ని అనగా నేచర్ ను పరివర్తన చేయండి. తర్వాత సంకల్పాల పరివర్తన. వ్యర్థ సంకల్పాలను సమర్థతలోకి పరివర్తన చేయండి. ఈ రకంగా పరివర్తనా శక్తి ద్వారా గతించిన ప్రతీ దానికి బిందువు పెట్టండి, అప్పుడు నిర్మలంగా మరియు నిర్మానంగా స్వతహాగా అవుతారు.

స్లోగన్:- మస్తకంపై స్మృతి తిలకం సదా మెరుస్తూ ఉండాలి - ఇదే సత్యమైన సౌభాగ్యానికి గుర్తు.

(దాదీల పాత డైరీల నుండి ఎన్నుకోబడిన కొన్ని అమూల్యమైన రత్నాలు)

మనుష్యుల విలువ, శుద్ధ బుద్ధి మరియు అశుద్ధ బుద్ధిపై ఆధారపడి ఉంటుంది. ఎలాగైతే సర్వోత్తమ దేవీ-దేవతా వంశం వారి బుద్ధి, సర్వోత్తమ విలువైనదిగా ఉంటుందో, అలా మధ్యమ వంశం వారిది మధ్యమ విలువైనది. ఇదే విధంగా, కనిష్ట వంశం వారి బుద్ధి యొక్క విలువ కూడా కనిష్టంగా ఉంటుంది. ఇవి మూడు సంప్రదాయాలు. మొత్తం ఈ మూడింటి ఆధారము, బుద్ధిపై ఉంది. మొదటగా సర్వోత్తమ బుద్ధి కల బ్రాహ్మణ దేవీ-దేవతలు సంపూర్ణ జ్ఞానంతో సర్వోత్తమ సంపాదనను చేసుకొని విశ్వ రాజ్యాధికారం యొక్క తాళంచెవిని అనగా వైకుంఠం యొక్క రాజ్యాధికారాన్ని ప్రాప్తి చేసుకున్నారు. అర్ధ కల్పం ప్రకృతి వారికి దాసీగా ఉంది, అందుకే ప్రాక్టికల్ గా సుఖాన్ని అనుభవిస్తారు మరియు అర్ధ కల్పం మందిరాలలో వారి మూర్తులు పూజించబడతాయి, కావున మొత్తమంతా ఈ బుద్ధిపై ఆధారపడి ఉంది, అందుకే చాలా చురుకైన బుద్ధి కావాలి. తండ్రి అయిన ఈశ్వరుని యొక్క మహావాక్యాలు ఏమిటంటే, తీవ్ర వేగంతో బుద్ధియోగాన్ని జోడించేవారు సాక్షాత్తు నా స్వరూపులు.

బాబా తమ దైవీ పిల్లలకు అద్భుతమైన కానుకను వరకట్నం రూపంలో ఇస్తారు. ఇప్పుడు మీకు ఏ కానుక లభిస్తుంది? అవినాశీ జ్ఞాన ధనం యొక్క కానుకనా? ఇదైతే తెలిసిందే, కానీ దీని తర్వాత ఏమి లభిస్తుంది. పూర్తిగా అలంకరించబడి ఉన్న అద్భుతమైన వైకుంఠము, ఇటువంటి అద్భుతమైన కానుక మీకు వరకట్నం రూపంలో లభిస్తుంది ఎందుకంటే ఈ తండ్రికి తమ పిల్లల పట్ల అతి ప్రేమ ఉంది. వారంటారు, అక్కడైతే ప్రతి ఒక్కరికీ తమ-తమ తల్లి-తండ్రులు ఏది ఉంటే అది ఇస్తారు, కానీ నేనైతే నా పిల్లలకి ఇప్పుడే ఇస్తాను కదా. నా పిల్లలకు అంతా లభించినట్లయితే, వారి మనస్సులోని కోరికలు పూర్తవుతాయి అని భావిస్తాను. కావున ఈ స్వరూపంలో అందరికీ వైకుంఠం యొక్క కానుకను ఇస్తాను. ఏ జ్ఞానయుక్త ఆత్మలైతే సర్వోత్తమమైనవారో, వారికే ఇస్తానని కాదు. సర్వోత్తమమైనవారికి అయితే అక్కడ కూడా కనెక్షన్ ఉంటుంది. కానీ మధ్యమమైనవారు, సర్వోత్తమమైనవారు, ఇరువురికీ లభిస్తుంది. ఎందుకంటే ఈ సమయంలో, దైవీ సంతానమైన కారణంగా ఒకే లాంటి అతి ప్రేమ ఉంటుంది. ఈ కారణం వలన ఇటువంటి వైకుంఠాన్ని కానుక రూపంలో ఇస్తాను, అక్కడ జన్మ-జన్మాంతరాలు పిల్లలందరూ సుఖాన్ని అనుభవిస్తారు. ఆ రాయల్ వంశానికి మహిమ మరియు పూజ జరుగుతుంది. ఈ వంశం రాయల్ ది, అందుకే దీనికి ఎ వన్ మహిమ ఉంది. చూడండి, లార్డ్ కృష్ణునికి ఎంత

వైభవంగా మహిమ చేస్తారు. యూరోపియన్లు కూడా లార్డ్ కృష్ణ అని అంటారు. కృష్ణుని పూజారులు, శ్రీ కృష్ణుని పేరు తీసుకుని మేము కృష్ణ పూజారులము అని అంటారు. పూజ చేసే పూజారికి బ్రాహ్మణుడు అన్న టైటిల్ ను ఇస్తారు, అందువలన ప్రకృతి వారికి కూడా దాసీగా అవుతుంది. కానీ ప్రాక్టికల్ గా వారి జీవితం బ్రాహ్మణులది కాదు, కేవలం స్వయానికి ఆ టైటిల్ ను పెట్టుకున్నారు. తమ పేరు-ప్రతిష్ఠలను తయారుచేసుకున్నారు. సత్యయుగ సమయంలో ఏవైతే నియమాలు ఉన్నాయో, అవన్నీ ఇక్కడి నుండే ప్రారంభమవుతాయి. ఆ నియమాల స్థాపన మొదట ఇక్కడ జరుగుతుంది. ఏ నియమమైతే ఇక్కడ మర్జ్ రూపంలో ఉంటుందో, అది అక్కడ ఇమర్జ్ అయి ప్రాక్టికల్ స్వరూపాన్ని తీసుకుంటుంది. ఇక్కడి నుండి ఏ జ్ఞానాన్ని అయితే తీసుకుంటారో, దాని ఆధారంగా అంత మతి నో గతి జరుగుతుంది. ఇక్కడి మతం ఏదైతే ఉందో, దాని ద్వారా అక్కడ ప్రాక్టికల్ అడుగు వేయడం జరుగుతుంది. ఆలోచించడం జరుగుతుంది కదా! ఆలోచించి, అర్థం చేసుకుని, అడుగు వేయండి అని అంటారు. ముందే అడుగు వేయడం జరగదు, ఇక్కడ ముందు ఆలోచించడం జరుగుతుంది, తర్వాత అక్కడ అడుగు వేయడం జరుగుతుంది. ఇక్కడ ఆలోచన ఇమర్జ్ అయి ఉంటుంది, అడుగు మర్జ్ అయి ఉంటుంది. అక్కడ అడుగు ఇమర్జ్ అయి ఉంటుంది, ఆలోచన మర్జ్ అయి ఉంటుంది. ఒకవేళ మనిషి బుద్ధి మంచిగా ఉన్నట్లయితే, అన్నీ ఉన్నట్లే. బుద్ధి చాలా విశాలంగా ఉండాలి. డివైన్ ఫాదర్ కు ఇంత మహిమ ఎందుకు చేయబడింది? ఎందుకంటే వారు విశాల బుద్ధి కలవారు. బుద్ధి కారణంగానే మనిషి రాజుగా అవుతాడు మరియు బుద్ధి కారణంగానే నిరుపేదగా అవుతాడు. బుద్ధి అన్ని కర్మేంద్రియాలలోనూ శిరోమణిగా భావించబడుతుంది. విశాల బుద్ధ కల దివ్య ఆత్మ యొక్క మస్తకం మెరుస్తుంది ఎందుకంటే బుద్ధిలో మొత్తం జ్ఞానం నిండి ఉంది. మళ్ళీ వారు ఎప్పుడైతే ఇతరులకు తమ బుద్ధి రూపీ ఇనుపపెట్టె నుండి జ్ఞాన రత్నాలను తీసి ఇస్తారో, అప్పుడు వారి మెరుపు కనిపిస్తుంది. దీని గురించి డివైన్ ఫాదర్ యొక్క మహిమ జరుగుతుంది కానీ నంబరువారుగా ఉంటుంది. వారిలో కూడా శిరోమణి డివైన్ ఫాదర్ అయిన బ్రహ్మ మహిమ చేయబడింది. ఓం శాంతి.